

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

28 మే 2025 పేజీలు : 08














# మహానాడు గ్రాండ్ సక్సెస్

టీడీపీ ముఖ్య నేతలతో రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొదటి రోజు మంగళవారం మహానాడు గ్రాండ్ సక్సెస్ అంటూ చంద్రబాబు కితాబిచ్చారు. కడప జిల్లా వేదికగా తెలుగుదేశం మహానాడు పండుగ మూడురోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వస్తున్నారు. కార్యకర్తలకు, నేతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కడపలో టీడీపీ హై కమాండ్ భారీ ఏర్పాట్లు చేసింది. ఈక్రమంలో మంగళవారం నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నేతలతో రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. తొలి రోజు మహానాడు జరిగిన తీరుపై సమీక్షించారు. కొందరు నేతలు అద్భుతంగా మాట్లాడారంటూ చంద్రబాబు అభినందనలు తెలిపారు. టైమింగ్ పాటిస్తూనే చక్కగా మాట్లాడిన నేతలకు చంద్రబాబు అభినందనలు చెప్పారు.

లోపల పేజీలో



## పేద విద్యార్థుల కోసం మంత్రి నారాయణ

# మహా సంకల్పం

**వీఆర్సీ స్కూల్ పనులను పర్యవేక్షించిన మంత్రి కుమార్తె పొంగూరు షరణి**



- తండ్రి ఆశయాలకు అనుగుణంగా షరణి ముందడుగు
- పీ4 కింద స్కూల్లో చదివే 20 మంది విద్యార్థులను దత్తత స్వీకరణ
- అధునాతన హంగులతో కార్పొరేట్ స్కూల్ తలదన్నేలా వీఆర్సీ హైస్కూల్ నూతన శోభగులు
- జూన్ 12 నాటికి వీఆర్సీ హైస్కూల్ ప్రారంభానికి సర్వం సిద్ధం

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారు మహా సంకల్పానికి శ్రీకారం చుట్టారని మంత్రి కుమార్తె పొంగూరు షరణి తెలియజేశారు. నెల్లూరు వీఆర్సీ హైస్కూల్లో శరవేగంగా సాగుతున్న ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ కుమార్తె షరణి మంగళవారం పరిశీలించారు. ప్లే గ్రౌండ్, డైనింగ్ హాల్ ఏర్పాట్లను పరిశీలించిన ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు. హైస్కూల్లోని ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ దగ్గరుండి సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడంతో పాటు విద్యార్థులకు అనుగుణంగా

-మిగతా 2లో

## పెండింగ్ వ్యవసాయ సర్వీసులను

# వెంటనే మంజూరు చేయాలి

- సిబ్బంది వారికి కేటాయించిన హెడ్ క్వార్టర్స్ నివాసం ఉండాలి
- యోగాంధ్ర యాప్‌లో విద్యుత్ ఉద్యోగులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ఎస్ఈ వి.విజయన్



పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ సర్వీసులను యుద్ధ ప్రాతిపదికన రిలీజ్ చేయాలని ఎస్ఈ వి.విజయన్ పేర్కొన్నారు.

2లో..

# పెండింగ్ వ్యవసాయ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలి

- సిబ్బంది వారికి కేటాయించిన హెడ్ క్వార్టర్స్ నివాసం ఉండాలి
- యోగాంధ్ర యాప్‌లో విద్యుత్ ఉద్యోగులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులు, అకౌంట్స్ విభాగపు అధికారులతో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ప్రత్యేక టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. ఈ టెలీ కాన్ఫరెన్స్ ముఖ్యఉద్దేశం పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ సర్వీసులను యుద్ధ ప్రాతిపదికన రిలీజ్ చేయాలని, వ్యవసాయ సర్వీసెస్ రిలీజ్‌లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. సిబ్బంది వారికి కేటాయించిన హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, అలా ఉండని వారు వెంటనే హెడ్ క్వార్టర్స్‌లో నివాసం ఉండాలన్నారు. వచ్చే నెల 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర యాప్ ద్వారా విద్యుత్ ఉద్యోగులందరూ రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని, అధికారులు వారి పరిధిలోని ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో జరిగే యోగ ప్రత్యేక కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులందరూ పాలు పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగి తన వంతుగా ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని, రిజిస్ట్రేషన్లు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. లో వోల్టేజ్, ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరా, విద్యుత్ పనులు తదితర సమస్యలపై తక్షణమే స్పందించి ప్రజల్లో విద్యుత్ సంస్థపై సంతృప్తి స్థాయిని పెంచాలని తెలిపారు. చెట్ల కొమ్మలు తొలగింపు, లైన్ మెయింటెనెన్స్ పనులు చేస్తున్నప్పుడు అధికారులు ప్రత్యక్షంగా అక్కడే ఉండాలని, అప్పుడే ప్రజల్లో నమ్మకం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరగాలని, సమస్యలు పరిష్కరించలేదన్న ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, అలసత్వం ప్రదర్శించవద్దని.. అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు.

## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి లోకేష్ ఆత్మీయ పలకరింపు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కడప సమీపంలో జరుగుతున్న మహానాడు భోజన ఏర్పాట్ల కమిటీ సభ్యుడిగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆత్మీయంగా పలకరించారు. గత కొన్ని రోజులుగా ఏర్పాట్లకు సంబంధించి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పూర్తిస్థాయిలో మహానాడు ప్రాంగణంలోనే ఉంటూ పార్టీ తనపై పెట్టిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తున్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విన్నపం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ, మరమ్మత్తుల, స్తంభాలను పునరుద్ధించే కారణంగా, ప్రజలకు నాణ్యమైన మెరుగైన విద్యుత్తును నిరంతరము ప్రజలకు అందించేందుకు విద్యుత్ శాఖ వారు పనుల నిమిత్తం వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కాబట్టి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ప్రజలకు విన్నపం చేశారు. అలాగే మే నెల 27వ తేదీ నుండి సుమారు పది రోజుల పాటు కావలి పట్టణ ప్రాంతాలైన ట్రంకు రోడ్డు మద్దూరు పాడు దగ్గర ఉన్న ఉప విద్యుత్ శాఖ ప్రాంతం నుండి నమస్కార్ హెూటల్ వరకు కృష్ణుడి బొమ్మ, పరిసర ప్రాంతాల్లో అలాగే నేమ్స్ పాఠశాల, పరిసర ప్రాంతాలు గీతాంజలి, అపార్ట్మెంట్, నలంద, మసీదు ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆ ప్రాంత ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ముందుగా పత్రికలు, సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తున్నామని కావలి అసిస్టెంట్ ఇంజనీర్ నాగార్జున తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులకు, కళాశాలలకు, వ్యాపారస్తులు, హెూటల్స్ కలిగిన అసౌకర్యాన్ని మంచి మనసుతో అర్థం చేసుకొని ప్రజలు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.


## బస్సు షెల్టర్ల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి

### కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ మంగళవారం స్థానిక 38వ డివిజన్ టెక్కే మిట్ట ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న నూతన డ్రైను కాలువల నిర్మాణం పనులను తనిఖీ చేశారు. నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ సమీపంలోని అన్నా క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. సమీపంలోని ఏసీ బస్ షెల్టర్ ను కమిషనర్ సందర్శించి, దాని నిర్వహణ తీరును పరిశీలించారు. క్రమం తప్పకుండా సంబంధిత సచివాలయం కార్యదర్శులు బస్సు షెల్టర్ నిర్వాహణ, ప్రాంగణం సమీపంలో పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. రెడ్‌క్రాస్ సమీపంలోని పద్మభూషణం గుర్రం జాషువా ప్రజా గ్రంధాలయాన్ని కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను గ్రంథాలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. పర్యటనలో భాగంగా స్థానిక 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. అన్ని ప్రధాన మార్గాలతో పాటు వీధులలో కూడా రోడ్డు ఆక్రమణలు జరగకుండా సంబంధిత సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మాజీ మేయర్ భానుశ్రీ, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల కోసం మంత్రి నారాయణ మహా సంకల్పం



(మొదటి పేజీ తరువాయి)

తరగతి గదులను తీర్చిదిద్దడంలో మంత్రి నారాయణ కుమార్తె షరణి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 12న వీఆర్ హైస్కూల్ పునః ప్రారంభించాలని, మా నాన్న నారాయణ సంకల్పించారని తెలిపారు. ఈ క్రమంలో ఎన్సీసీ పనులను వేగవంతంగా, నాణ్యతగా చేస్తుందని చెప్పారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఉపయుక్తమైన స్కూల్ నిర్మాణ బాధ్యతను మా నాన్న నాకు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలతో వీఆర్సీ స్కూల్‌ని తీర్చిదిద్దేందుకు గడిచిన నాలుగు రోజులుగా నెల్లూరులోనే ఉంటూ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని తెలియజేశారు. పేద పిల్లల కోసం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేపట్టిన మహా సంకల్పంలో భాగస్వామిని కావటం ఆనందంగా ఉందని పొంగూరు షరణి అన్నారు. వీఆర్సీలో మా నాన్న చదివే రోజుల్లో సౌకర్యాలు పెద్దగా లేవని, అయితే ఇప్పుడు దేశంలోనే రోల్ మోడల్‌గా నిబెట్టేలా వీఆర్సీని సకల సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ స్కూల్ ద్వారా వేలాది మంది నిరుపేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యని అదించబోతున్నామని చెప్పారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా ట్రాన్స్‌ఫోర్ట్, భోజన వసతి కూడా ఉచితంగా ఇవ్వబోతున్నామని తెలియజేశారు. పర్యావరణపై అవగాహన కల్పించేందుకు హైడ్రో ఫోనిక్ టెక్నాలజీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కూల్‌లో చదివే వారిలో 20 మంది విద్యార్థులను పీ4 కింద తాను దత్తత తీసుకోనున్నట్లు మంత్రి కుమార్తె షరణి వెల్లడించారు. విద్యార్థులకు అన్నిరకాల ల్యాబ్‌లు, డాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్ రూంలు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డికి ఆత్మీయ పలకరింపు..



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కడప సమీపంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో భాగంగా వేదికపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించి ఆలింగనం చేసుకున్నారు.

## ఎంపీ వేమిరెడ్డి భారీ విరాళం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తరపున సేకరించిన విరాళాలు పార్టీ కోసమే కాకుండా, పేదలు, పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ సంక్షేమం కోసం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించిన విరాళాన్ని మంగళవారం సీఎం చంద్రబాబు సభలో ప్రస్తావించారు. మహానాడు తొలిరోజు ప్రకటన చేయగానే స్పందించి రూ.17 కోట్లకు పైగా విరాళాలు అందించిన టీడీపీ నేతలను ఆయన అభినందించారు. పార్టీ పట్ల ప్రేమ ప్రజల పట్ల నిబద్ధతకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విరాళం నిదర్శనం.. ఎంపీగా గెలిచినప్పటి నుంచి పార్టీకి మద్దతుగా నిలిచిన.. తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు విరాళామందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

# రెవిన్యూ వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో టాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ వైఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. రెవెన్యూ సెక్షన్ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఉదయం 6 గంటల నుంచి రీ సర్వే ప్రారంభించి, కనీసం 50 గృహాలకు సంబంధించిన అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేయాలని, నివేదికలను గూగుల్ షీట్స్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. సచివాలయాల మేరకు నిర్దేశించిన సర్వే రివిజన్ లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు, విధులలో మెరుగైన పనితీరు కనబరచని వారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలలో అలసత్వం వహించిన కార్యదర్శులపై శాఖా పరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారులు శ్రీనివాసులు, సెక్రటరీ శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ నరేంద్ర, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మద్యానికి డబ్బులు ఇవ్వాలని లేకపోతే కత్తితో చంపుతామని బెదిరించి, కొట్టి 1500 రూపాయలు నగదు దౌర్జన్యంగా అపహరించిన ముగ్గురు వ్యక్తులను సంతపేట పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే గత శనివారం వేకువజామున ఉడత నీరద్ శ్యామ్ తన ఇంట్లో ఉన్న కుక్కను రోడ్డు మీదకు తీసుకుని రాగా హఠాత్తుగా ముగ్గురు వ్యక్తులు వచ్చి నీరద్‌ను మద్యానికి డబ్బులు ఇవ్వాలని అడగగా అందుకు ఫిర్యాది నేను డబ్బులు ఇవ్వనని చెప్పగా అంతట ఎ1 ఇటుక రాయితో ఎ2 నైల్ కట్టర్‌తో కొట్టి, చంపుతామని బెదిరించి అతని దగ్గర నుంచి 1500 రూపాయలు నగదును తీసుకున్నట్లు అంతట అక్కడి నుండి ముగ్గురు ముద్దాయిలు పరారైనట్లు సంతపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాది కంప్లైంట్ చేయగా కేసు నమోదు కావడం జరిగింది. నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య, టౌన్ డీఎస్పీ సింధుప్రియా పర్యవేక్షణలో సంతపేట సీఐ జి.దశరథ రామారావు, ఎస్ఐ బాలకృష్ణ వాళ్ళ సిబ్బంది దర్యాప్తులో భాగంగా, సాంకేతిక ఆధారంగా ముద్దాయిల ఆచూకీ తెలుసుకొని మంగళవారం ఉదయం నెల్లూరు రైల్వే స్టేషన్ రోడ్డు రంగనాయకులపేట గేట్ సమీపమున దర్గా పక్కన ముద్దాయిలను అదుపులోకి తీసుకొని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఐ దశరథ రామారావు మాట్లాడుతూ.. ముద్దాయిలు ఏ1 షేక్ నవాజ్ (21) ఎ2 షేక్ అబ్దుల్ సుభాన్‌ఏచోటు (24) ఎ3 షేక్ అబ్దుల్ సమద్ (22)గా వీరు గతంలో నేరచరిత్ర కలిగి,అనేక నేరాలకు పాల్పడినవారుగా అనేక కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినట్లుగా తెలిపారు. వారిని కోర్టుకు హాజరు పరిచి రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలియజేశారు. చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించిన సంతపేట పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## రాష్ట్ర కార్యవర్గ జనరల్ బాడీ సమావేశం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ జనరల్ బాడీ సమావేశం శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం, చిలమకూరు కడప జిల్లాలో ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి జి.జయచంద్ర నిర్వహణలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. శంకరాచార్యులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కె.మాల్యాద్రిని రాష్ట్ర ఉపాధ్యక్షులు గాను, ఎం.ప్రభాకర్‌ని ఎస్ఈసి సభ్యునిగా ఏబిఏపి రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులు సదరు సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ప్రకటించారు. అనంతరం కె.మాల్యాద్రి మాట్లాడుతూ.. తాను గత 5 యేళ్ల నుండి నెల్లూరు జిల్లా శాఖ వారి ద్వారా తమ వంతుగా ఏబిఏపి జాతీయ శాఖ వారు నారణం తోడు, పతనందిట్ట, కేరళ, సెంగోత్తాయి తమిళనాడుల వద్ద నిర్వహించే అన్నదాన శిబిరానికి ప్రతి యేటా కార్తీక, మార్గశిర శబరిమల దీక్షల సమయంలో ధన, వస్తూ రూపేణా సహాయం చేస్తూ ఉన్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తనకు ఇంత పెద్ద గురుతర బాధ్యతను అప్పగించిన రాష్ట్ర శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వీరిని బి.హరిప్రసాద్ ఏబిఏపి ట్రస్టీ సభ్యులు వై.బాలాంజనేయులు మాజి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్, ఎస్ఈసి సభ్యులు ఎన్.రంగరాజు జిల్లా అధ్యక్షులు మురళీ, పలువురు ప్రముఖులు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 60 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. సభ తదనంతరం ఆహ్వానితులకి చిరు సన్మానం, హాజరైన సభ్యులకు అన్నదానం కార్యక్రమం జరిగింది.

## కాకాణి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆనం దంపతులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మరియు వై సి పి నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని డైకాస్ రోడ్ నందు కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసం నందు కాకాణి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు.

## నేడు డాక్టర్ విజయ్ కుమార్ వర్ధంతి సభ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక వేణు నర్సింగ్ హోమ్‌లో బుధవారం జెవివి వ్యవస్థాపకులు సారా వ్యతిరేక ఉద్యమ కర్త అక్షరాస్యత ఉద్యమాల నాయకులు నెల్లూరు వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ విజయకుమార్ పదవ వర్ధంతి సంతాప సభ కార్యక్రమం నిర్వహించునున్నట్లు జెవివి మండల శాఖ అధ్యక్షులు కార్యదర్శులు షేక్ గాజుల మున్నా మొహమ్మద్ ఆలీను మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా డాక్టర్ కే.వేణుగోపాల్ హాజరవుతారన్నారు. కావున విజయ్ కుమార్ అభిమానులు జెవివి నాయకులు విజయ్ కుమార్ అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావాలని వారి పిలుపునిచ్చారు.

## మహానాడులో మండల టీడీపీ నాయకులు



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మొత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగల శెట్టి వెంకటేశ్వర్లు, చింతల శీను, పిన్ని బోయిన రమణయ్య, పసుపులేటి వికాస్‌బాబు, ఆధ్వర్యంలో భారీగా నాయకులు కార్యకర్తలతో కలిసి మహానాడుకు హాజరయ్యారు. అనంతరం అక్కడ రాష్ట్ర మంత్రులు కార్పొరేషన్ చైర్మన్, సీనియర్ మంత్రులతో కలిసి కొంతసేపు మాట్లాడుకోవడం, అలాగే మహానాడులో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు.

## కాలనీ అభివృద్ధిపై బీజేపీ నేతల సమావేశం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయా జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం నందు బీజేపీ నాయీబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు కేవీ రాఘవులు ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ జిల్లా కమిటీ, ముప్పవరపు వెంకయ్య నాయుడు నగర్ కాలనీ అభివృద్ధికీ సంబందించిన కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా బీజేపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి బీజేపీ స్టేట్ లీడర్ సురేంద్రారెడ్డి నెల్లూరు రూరల్ అసెంబ్లీ కన్వీనర్ మండ్ల ఈశ్వరయ్య, పాల్గొని కాలనీ నందు ఇల్లు నిర్మాణం, రోడ్లు, కాలువలు, అవసరమైన సదుపాయాలు గురించి మీటింగ్‌లో చర్చించారు. ప్రతి ఒక్కరూ త్వరగా ఇల్లు నిర్మాణం చేయాలనీ కాలనీ వాసులకు పెద్దలు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయబ్రాహ్మణ కమిటీ సభ్యులు, కాలనీ కమిటీ సభ్యులు కాలనీ వాసులు ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

## యోగేంద్రపై టీఓటీలకు శిక్షణ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో, వెలుగు, విద్యాశాఖ, కార్యాలయాలలో యోగాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోయళ్ళ పద్మజా రెడ్డి పాల్గొన్నారు. ఎంఓటీలు, వాసు, సురేష్, సృజన, ఆధ్వర్యంలో మండల అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, వెలుగు, అంగన్వాడి, ఉపాధి హామీ, సిబ్బందికి యోగాపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఓటి వాసు మాట్లాడుతూ.. వచ్చేనెల జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా టీఓటిలకు, యోగాపై శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను ఎంపీడీవో ప్రసన్నకుమారి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం జలాశయం సమీపాన వెలసిన శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో మంగళవారం అమావాస్య తిథి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు అలంకలను నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని గోత్రనామాలతో అర్చనలు చేయించుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# యోగాంధ్ర-2025 పోటీలలో భాగస్వాములు కండి : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర - 2025 కార్యక్రమాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విజయవంతం చేయాలని కమిషనర్ వైఓ నందన్ ఆకాంక్షించారు. యోగాంధ్ర-2025 కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో కమిషనర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. యోగాంధ్ర-2025 కార్యక్రమాల్లో భాగంగా, వార్డు, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో యోగా పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. యోగా ఫర్ ఆల్ - గ్రాస్ రూట్స్ వెల్ నెస్ అంశంపై వార్డు స్థాయి పోటీలను మే 28 నుంచి మే 30 వరకు డివిజన్ల పరిధిలోని మున్సిపల్ పార్కులలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ పోటీలు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వ్యక్తిగత ప్రదర్శనలలో భాగంగా ఆసన ప్రదర్శన, సూర్య నమస్కార చాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, ధ్యానం స్థైర్య పరీక్ష అంశాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి డివిజన్ లో పోటీలు నిర్వహించబడతాయని, పోటీల్లో పాల్గొనదలచిన వారు వారి వార్డ్ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ఎంపికైన విజేతలు జిల్లా స్థాయిలో, అనంతరం రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనవచ్చని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, యోగా మాస్టర్స్ రవీంద్ర, వెంకటసుబ్బయ్య, పద్మావతి, కావ్య, రేవతి పాల్గొన్నారు.



# ఈదుల వారి పాలెంలో ఆక్వా గుంటల కట్టలు తొలగింపు

- శాఖపరమైన చర్యలు తీసుకున్న ప్రభుత్వ అధికారులు
- సహకారం అందించిన ఆక్వా రైతులు
- డీప్ బోర్లు తొలగించిన వైనం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి పంచాయతీ పరిధిలోని ఈదుల వారి పాలెం గ్రామంలో డీప్ బోర్లు కలిగి ఉన్న ఆక్వాగుంటలపై ప్రభుత్వ అధికార యంత్రాంగం శాఖ పరమైన చర్యలకు శ్రీకారం చేసింది. ఈ బోర్లు మూలంగా వ్యవసాయ పొలాలు ఉప్పు మయంగా మారి భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం వెంటనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం ఆక్వాగుంటల తొలగింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టినారు. తాసిల్దార్ స్వప్న, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చాన్ బాష, డెవలప్మెంట్ ఆఫీసర్లు పూజిత, స్టీఫెన్, శ్రీనివాసులు, అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, భూగర్భ జల, జలగణన శాఖ అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ సూర్యతేజారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రసాదు, నారాయణ, జల వనరుల శాఖ అధికారులు సమక్షంలో యంత్రాల ద్వారా రొయ్యల గుంటల కట్టలు గండి కొట్టారు. సుమారు 66 ఎకరాల్లో ఈ పనులు జరిగినాయి. కట్టలకు గండి చేసిన ప్రదేశంలో రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ జెండాలు నాటారు. అధికారులకు అన్ని రాజకీయ పార్టీల ఆక్వా రైతులు సహకారం అందించారు. అదే విధంగా డీప్ బోర్లు కూడా తొలగించారు. హైకోర్టులో కేసు పూర్తి అయిన తర్వాత తదుపరి మంచినీళ్ల నందు ఆక్వా కల్చర్ చేసుకుంటామని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆయన అనుమతి వచ్చాక మంచి నీళ్లుతో ఆక్వా సాగు చేయాలని మత్స్య శాఖ అధికారులు ఆక్వా రైతులకు సూచించారు. ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తూ ఆక్వా కల్చర్ చేస్తామని ఆక్వా రైతులందరూ అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆక్వా రైతులు చిల్లకూరు భాస్కర్ రెడ్డి, కలిచేటి హేమంత్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని చంద్రమౌళి నగర్, వేదాయపాలెంలోని కుమార్ ప్రథమ చికిత్స కేంద్రం ఆవరణము నందు మంగళవారం, సీనియర్ పీఎంపీ సభ్యుడు పయనం విజయ్ కుమార్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు నగరంలోని ప్రముఖ వైద్య నిపుణులచే అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్వర్ణభారత ట్రస్ట్ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సంయుక్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం నందు డాక్టర్ రాధిక, డాక్టర్ మహమ్మద్ రఫీ, డా.ఝాన్సీ రెడ్డి, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ అబ్దుల్ హఫీజ్, డాక్టర్ పద్మజ పాల్గొని వైద్య సేవలు అందించారు. అనంతరం నిర్వాహకులు దానం పేట్రేషియప్రేమ్ రాజ్, ధరణి కుమార్, దేవసేనలు డాక్టర్లను శాలువాలతో, బొకేలతో ఘనంగా సన్మానించినారు. పీ.హెచ్.పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య పాల్గొన్నారు. ఈ శిబిరం నందు సుమారుగా 500మంది వైద్య పరీక్షలు నిర్వహించారు.

## వీఎస్‌యూ ఆధ్వర్యంలో..

# లింగంగుంటలో యోగా ప్రచారం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని లింగంగుంట ఎస్టీ కాలనీలో విక్రమసింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో సోమవారం యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా నిపుణులు ఆనంద్ రెడ్డి పాల్గొని, గ్రామస్తులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. పలు ముఖ్యమైన ఆసనాలను ప్రదర్శించి, శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతతను ఎలా సాధించవచ్చో వివరించారు. యోగా సాధన వల్ల రోగనిరోధక శక్తి పెరగడం, ఒత్తిడిని తగ్గించడం వంటి లాభాల గురించి ప్రజలకు వివరించారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన ఇచ్చారు. యోగా గురించి ఈ సందర్భంగా వారు మరింత అవగాహన కలిగి, దీన్ని రోజువారీ జీవనశైలిలో భాగంగా మార్చుకోవాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి, గణాంక శాస్త్ర విభాగ అధ్యాపకుడు డాక్టర్ శంకర్, రైజ్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీ బాలస్వామి పాల్గొని, యోగా ప్రాధాన్యతపై ప్రసంగించారు. కార్యక్రమం ముగింపులో గ్రామస్తులకు యోగా సాధనను కొనసాగించేందుకు ప్రోత్సాహక మాటలు అందజేశారు.

# టీడీపీ మండల అధ్యక్షుడికి సత్కారం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడుగా ఇటీవల ఎన్నికైన సుంకర పెంచల చౌదరిని మంగళవారం మండలంలోని బోయలచిరువెళ్ళ టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించిన అభినందనలు తెలిపారు. బి.చిరువెళ్ళ మాజీ సర్పంచ్ మంతు యానాదిరెడ్డి ఆధ్వర్యంలో పెంచలచౌదరిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అధ్యక్షుడుగా ఎంపికైనందుకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. నిన్నటిదాకా ఆత్మకూరు మండలతెలుగుదేశం అధ్యక్షుడుగా సమర్ధవంతంగా నిర్వహించిన చౌదరి మళ్ళీ అధ్యక్షుడుగా నియమితులవడం సంతోషదాయకమని, ఆయన పార్టీకి ఇదేమాదిరిగా మరిన్ని సేవలందించాలని, భవిష్యత్తులో మరింతగా ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మంతు యానాదిరెడ్డి, మరో మాజీ సర్పంచ్ చెవుల వెంకటేశ్వర్లు, టీడీపీ సీనియర్ నాయకుడు చిలుకూరు రామయ్య, బూత్‌కన్వీనర్లు రావూరు నాగేశ్వరరెడ్డి, ఈర్ల మాధవ, కపిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో భారీగా నాయకులు కార్యకర్తలతో కలిసి మహానాడుకు హాజరయ్యారు. అనంతరం అక్కడ రాష్ట్ర మంత్రులు కార్పొరేషన్ చైర్మన్‌లతో అలాగే సీనియర్ మంత్రులతో కలిసి రాష్ట్ర రాజకీయాల గురించి కొంతసేపు మాట్లాడుకోవడం, అలాగే మహానాడులో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు.

## ఉగ్రవాద చర్యలను భారత ప్రభుత్వం..

# తిప్పికొట్టింది : సీపీఎం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఉగ్రవాద చర్యలను భారత ప్రభుత్వం సమయస్ఫూర్తితో తిప్పి కొట్టిందని సీపీఎం పార్టీ నాయకత్వం తెలిపింది. మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఈపూరు గ్రామం నందు సమైక్యత యాత్రలు ప్రారంభమయ్యాయి. పార్టీ కార్యదర్శి అంకయ్య, కమిటీ సభ్యులు మస్తాన్‌షా, ఉమా, మస్తానమ్మ, పోలమ్మ, వెంకటరమణమ్మ, ముత్యాలమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ యాత్ర గురించి పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. నెల్లూరు జిల్లా వాసి ఉగ్రవాదుల దాడిలో చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. మతాన్ని హత్య చేశారని ఇంతకంటే దురదృష్టకరం ఇంకేముంటుందని పార్టీ నాయకత్వం అభిప్రాయపడింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడు గ్రాండ్ సక్సెస్





## టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు కితాబు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వేదికగా తెలుగుదేశం మహానాడు పండుగ మూడురోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివెల్లారు. కార్యకర్తలకు, నేతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా టీడీపీ హై కమాండ్ భారీ ఏర్పాట్లు చేసింది. ఈక్రమంలో మంగళవారం నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నేతలతో రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొదటి రోజు మహానాడు గ్రాండ్ సక్సెస్ అంటూ చంద్రబాబు కితాబిచ్చారు. కొందరు నేతలు అద్భుతంగా మాట్లాడారంటూ చంద్రబాబు అభినందనలు తెలిపారు.



### వేమిరెడ్డి దంపతులకు ఆత్మీయ పలకరింపు

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ఆత్మీయంగా పలకరించారు. కడప సమీపంలో జరుగుతున్న మహానాడు సందర్భంగా వేమిరెడ్డి దంపతులను కలిసిన ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పార్టీకి ఇస్తున్న మద్దతుపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


























# ఆత్మహత్యలు ప్రారంభమవ్వకముందే చర్యలు తప్పనిసరి

- నష్టాల పాలవుతున్న పొగాకు రైతులు
- ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, వెంకటేశ్వరరావు గౌస్ తదితర రైతు నాయకులతో కలిసి మంగళవారం కందుకూరులో ఉన్న 26, 27 పొగాకు కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొగాకు కొనుగోలులో తీవ్రమైన అసంబద్ధమైన విధానం కొనసాగుతుందని అన్నారు. గత సంవత్సరం ఒక కేజీ 350 రూపాయల వరకు గరిష్టంగాను 235 రూపాయలు కనిష్టంగాను ధర పలకగా ఈ దఫా గరిష్టంగా 280 రూపాయలు కనిష్టంగా 200 రూపాయలు కొనుగోలుగా ఉంది. పైగా రైతులు పండించిన పూర్తి స్థాయి పొగాకును కంపెనీల వాళ్ళు కొనుగోలు చేయడం లేదని రైతు సంఘ నాయకులతో స్థానిక రైతులు తెలియజేశారు. పొగాకు కొనుగోలు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని పొగాకు బోర్డులకు, వివిధ కంపెనీల యజమానులతోనూ సంప్రదింపులు జరిపి గిట్టుబాటు ధరకు పొగాకును కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య కోరారు. రైతులు వద్ద నుంచి కొనుగోలు చేస్తామన్న పొగాకుకు కేజీ సగటు ధర 300 రూపాయలు ఇవ్వాలని అలా ఇవ్వని పక్షంలో రైతులు ఒక బ్యారన్‌కు ఐదు లక్షల రూపాయల వరకు నష్టపోయే అవకాశం ఉందని, ఈ పరిస్థితులు పొగాకు రైతులను తీవ్రమైన నష్టాలకు గురిచేసి ఆత్మహత్యలకు ప్రేరేపిస్తాయని అలాంటి పరిస్థితులు ఏర్పడక ముందే ప్రభుత్వాలు కళ్ళు తెరిచి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతులతో కలిసి ఆందోళన చేస్తుందని వారు హెచ్చరించారు.

# ప్రారంభమైన సమైక్యత యాత్ర : సీపీఎం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఉగ్రవాదం నిర్మూలనలో భాగంగా మతసామరస్యం దేశ సమగ్రతల పరిరక్షణకై సీపీఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమైక్యత యాత్రలను నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధనలు మాట్లాడుతూ.. కేంద్రంలోని పాలకులు పెద్ద నోట్ల రద్దు సమయంలో నల్లధనాన్ని తీసుకొని వస్తామని ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తామని వాగ్దానాలు చేశారని కానీ ఇప్పటికీ అది నెరవేరలేదని జమ్ము కాశ్మీర్‌లోని పహల్గంలో పాకిస్తాన్ ఉగ్రవాద మూకలు 28మంది దేశ పౌరుల ప్రాణాలను బలి గొన్నారని, ఈ ఘటనను దేశ ప్రజలంతా ఐక్యమై ఖండించారని, దీంతో పాకిస్తాన్‌తో యుద్ధం అనివార్యం అనుకున్నవేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మనదేశ సార్వభౌమత్వాన్ని హరించేలా ఇరుదేశాల ప్రదానులతో మాట్లాడి యుద్దాన్ని విరమింప చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. దీనిని వారి గొప్పతనంగా చెప్పుకుంటూ తిరంగా యాత్రలను నిర్వహిస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టడం దారుణమని అన్నారు. మన దేశ ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటిస్తూ సమైక్యంగా నిలవాలని ఇదే మన దేశంలోని భిన్నత్వంలో ఏకత్వమని అన్నారు. అలాగే దేవరపాలెం, ములుమూడి, సౌత్ మోపూర్ గ్రామాల వరకు ఈ యాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ, అట్లా అనిల్, పాదర్థి మస్తానయ్య, ఎడవల్లి రమణయ్య, శ్రీపతి వెంకయ్య, ముత్యాల నాగయ్య, పాదర్తి నారాయణ, శ్రీపతి వెంకట శేషయ్య, పసల వెంకటరమణయ్య, కొర్ర పాపయ్య సాదేపల్లి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# యోగ మానసిక ఒత్తిడిని తగ్గిస్తోంది : ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** యోగా అనేది మానసిక ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యాన్ని అందిస్తుందని కనుక ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రపంచ పదవ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర 2047 కోసం దార్శనిక రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యం, సంపద ఆనందాన్ని పొందేలా చేయడమే యోగా లక్ష్యం నేటి అనేక సవాళ్లకు యోగ సరైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ఒత్తిడిని తగ్గించడానికి, ఉత్పాదకతను పెంచడానికి ప్రతి ఒక్కరూ ప్రాణాయామం ఆసనాలు ధ్యానం అలవాటు చేసుకుని ప్రతిరోజు ఒక గంట కేటాయించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కూడా యోగాను పాఠశాల సిలబస్‌లో కూడా చేర్చాలని ప్రయత్నం చేస్తుందన్నారు అందులో భాగంగానే మండల స్థాయిలో 16,576 మందిని రిజిస్టర్ చేయాలని ఉండగా ఇప్పటివరకు రెండు వేల ఒక వంద మంది మాత్రమే రిజిస్టర్ అయ్యాయని మిగిలిన లక్ష్యాన్ని కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం లక్ష్యాన్ని సాధించాలన్నారు. యోగాంధ్ర యాప్‌కు వారి రిజిస్ట్రేషన్ చేయవచ్చు అన్నారు. ప్రజల్లో స్వయంగా రిజిస్ట్రేషన్ అయ్యేటప్పుడు ఓటీపీలు అవసరం లేదన్నారు. వెబ్ లింకులో కంటే మొబైల్ యాప్‌లో సులభంగా రిజిస్ట్రేషన్లు చేయవచ్చని తెలిపారు. అన్ని గ్రామాలలో అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బంది ఉంటారని వారి ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అన్ని సచివాలయాలలో నిర్దేశించిన రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు ఇప్పటివరకు బుక్కాపురం 192 చాకలకొండ 96 గున్నమడుగుల 195 కాటేపల్లి 46 శంకవరం 146 ఊటుకూరు 173 వింజమూరు ఒకటి 345 వింజమూర్ 2 353 వింజమూరు మూడు257 వింజమూరు 4 -239 వింజమూరు ఐదు 150 వంతున 2192 రిజిస్ట్రేషన్లు మాత్రమే చేశారని మొత్తం 16,576 రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా మిగిలినవి వెంటనే చేయాలన్నారు. ముగ్గురు మాస్టర్ ట్రైనీలు జిల్లాలో శిక్షణ పొందారని వారు మండలంలో 150 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. సచివాలయ, క్షేత్ర సహాయకులు అంగన్వాడి కార్యకర్తలు ఇతర గుర్తింపు ఉన్న ఉద్యోగ సిబ్బంది యోగాసనాల గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రాణాయామం ధ్యానం ఆసనాలు వీటి గురించి శిక్షణ పొందిన తరువాత గ్రామాలలో ఉన్న ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించి వారికి శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. మండలంలో ట్రైనీలకు ఈ శిక్షణ మూడు దశలుగా ఉంటుందన్నారు. శిక్షణ పొందిన వారు రెండవ తేదీ నుండి సచివాలయ పరిధిలోని ప్రజలకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగే శిక్షణ ఇచ్చిన తర్వాత పోటీలను నిర్వహించాలన్నారు. గ్రామస్థాయిలో విజేతలైన వారు మండల స్థాయిలో మండల స్థాయిలో విజేతలైన వారు జిల్లా స్థాయిలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ పోటీలు సోలో యోగ ధ్యానము ప్రాణాయామం సూర్య నమస్కారాలు అనే నాలుగు అంశాలపై ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొన్న వారి పేర్లు ఆధార్ నంబర్లు సేకరించి ఫోటోలు తీయాలన్నారు. కావున ప్రతి ఒక్కరూ నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పక పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి గోపి శ్రీనివాసులు యోగా మాస్టర్ నోటి మాల్యాద్రి రెడ్డి అన్ని శాఖల సిబ్బంది ఉన్నారు.

## నాయకులతో కలసి మహానాడుకు తరలిన ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, టిడిపి శ్రేణులు వివిధ వాహనాల్లో కడపకు మంగళవారం ఉదయం తరలి వెళ్లారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పండుగ వాతావరణంలో, ఎంతో కోలాహలంగా, తెలుగుదేశం జెండాను ఊపి ప్రారంభించారు. నాయకులందరితో కరచాలనం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి వింజమూరుకు చేరుకోగా, ఆయనకు సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు టీడీపీ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఎవరికైనా చిన్న ఇబ్బంది కలిగిన తోటి వారు సహాయం అందించాలన్నారు. సమస్య పెద్దదైతే పార్టీ కార్యాలయానికి సమాచారం అందించి సహాయం అందుకోవాలని తెలిపారు. మూడు రోజులు జరిగే పసుపు పండుగను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, 8 మండలాల కన్వీనర్లు, ముఖ్య నేతలు టిడిపి శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## నేడు యోగ పై సమావేశం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండలంలోని సర్పంచులు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం యోగ పై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వచ్చేనెల 10వ తేదీన జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేందుకు నాలుగు కేంద్రాలు మంజూరయ్యాయి. అన్నారు అందులో ఉదయగిరి కూడా ఉండడం అదృష్టం అన్నారు. అందులో కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున సర్పంచులు ప్రధానోపాధ్యాయులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## మహానాడుకు తరలిన దేశం నేతలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు మహోత్సవాలకు వింజమూరు నుండి తెలుగుదేశం నేతలు పలు వాహనాలలో తరలి వెళ్లారు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వీరు బయలుదేరారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు జై తెలుగుదేశం అంటూ నినాదాలతో బయలుదేరారు. మహానాడు కార్యక్రమం మూడు రోజులుగా జరుగుతుందని మొదటి రోజు ప్రజాప్రతినిధులతో సమావేశం రెండవ రోజు తీర్మానాలు మూడవరోజు బహిరంగ సభ ఉంటుందన్నారు. కావున మొదటి రోజు కార్యక్రమానికి అత్యుత్సాహంతో పసుపు జెండాలతో కలకలలాడుతూ.. ఆనందోత్సాహాలతో బయలుదేరారు. చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్ల శ్రీనివాసులు యాదవ్, కోడూరు నాగిరెడ్డి, గురజాల వాసు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్ నాయుడు, నీలం పెరుమల్లు, దిద్దిగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆరుకొండ శ్రీనివాసులు, భాష్యం ఎరుకల నాయుడు, జి.మాధవ డబ్బు కొట్టి హరిబాబు, సానా శివకుమార్ ఆర్.మాలకొండరెడ్డి జ్యోతి మహేంద్ర తెలదాల శ్రీనివాసులు డి.మణిరత్నం తాళ్లూరి రమణయ్య, ఇతర నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు.

# మహానాడుకు తరలిన ఆత్మకూరు టీడీపీ నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజక వర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాలకు చెందిన తెలుగుదేశం నాయకులు మంగళవారం టిడిపి మహానాడులో పాల్గొనేందుకు కడపకు తరలివెళ్ళారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో వారంతా ప్రత్యేక వాహనాలద్వారా కడపకు తరలివెళ్ళారు. తెలుగుదేశం నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, చంద్రా వెంకటసుబ్బానాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గోపారం వెంకటరమణమ్మ (మున్సిపల్ చైర్‌పర్సన్), సర్దార్, మాదాల మస్తాన్‌నాయుడు (సాగునీటిసంఘ చైర్మెన్), నియోజకవర్గ సాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎల్.వి. రమణయ్య, కొండ్రెడ్డి రమణారెడ్డి, పయ్యావుల ప్రభాకర్‌నాయుడు, దాసరి బాలకృష్ణ, ఆత్మకూరు మున్సిపల్ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకటయ్య, ఆత్మకూరు మండల టీడీపీ అధ్యక్షుడు సుంకరపెంచల చౌదరి, ప్రధానకార్యదర్శి డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి, అనంతసాగరం మండల టీడీపీ అధ్యక్షుడు మెటుకూరు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శాఖమూరు సుబ్బారావు, సంగం మండల టీడీపీ అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి, మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షుడు దేవరాల గంగాధర్‌యాదవ్,, ఏఎస్‌పేట మండల టీడీపీ అధ్యక్షుడు అబ్బూరు రమేష్‌నాయుడు, చేజర్ల మండల టీడీపీ అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్, ఆయా మండలాల ప్రధాన కార్యదర్శులు, టీడీపీ శాశ్వతసభ్యత్వం స్వీకరించిన నాయకులు తదితరులు మహానాడులో పాల్గొనేందుకు గెలిగేట్‌లుగా కడపకు తరలి వెళ్ళారు. వారంతా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 3రోజుల పాటు మహానాడులో పాల్గొంటారు. కార్యక్రమం చివరినాడు 29వ తేదీన మహానాడు బహిరంగసభకు నియోజకవర్గంనుండి పెద్ద ఎత్తున టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల ప్రతినిధులు తరలి వెళ్ళనున్నారు. ఈమేరకు ప్రత్యేక వాహనాలు కూడా సిద్ధం చేస్తున్నారు.

# పొదుపు సంఘంలో గందరగోళం..

- తనను ఉద్దేశపూర్వకంగానే తొలగించారంటూ సభ్యురాలు కృష్ణవేణి కలెక్టర్‌కు ఫిర్యాదు
- సభ్యుల తీర్మానంతోనే తొలగించామన్న సీసీ

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన శారద పొదుపు సంఘ గ్రూపులు గందరగోల పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈ సంఘంలో సభ్యురాలుగా ఉన్న కృష్ణవేణిని అన్యాయంగా తొలగించారంటూ ఆమె ఇటీవల కాలంలో డిఆర్డిఏ మరియు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసింది. అయితే ఆమె గత మూడు సంవత్సరాలుగా పొదుపు కట్టడం లేదని మరియు బ్యాంకు రుణాలు కూడా తీసుకోవడం లేదని ఈ కారణంగానే సంఘ సభ్యుల ఆమోదంతో ఆమెను తొలగించినట్లు సిసి వెంకటేశ్వర్లు తెలిపారు.

### సోషల్ మీడియాలో హల్చల్ చేసిన ఆడియో సంభాషణ

గత రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలోని వాట్సాప్ నందు శారద గ్రూప్ సభ్యురాలు కృష్ణవేణి, సీసీ వెంకటేశ్వర్లు మధ్య జరిగిన ఆడియో సంభాషణ హల్‌చల్ చేసింది. ఈ సంభాషణలో సంఘ సభ్యురాలు కృష్ణవేణి మాట్లాడుతూ.. తనను అన్యాయంగా ఎందుకు తొలగించారని తన భర్తతో కలిసి ప్రశ్నించింది. దీనికి స్పందించిన సీసీ వెంకటేశ్వర్లు ఇవి నేను విధులు రాకముందే జరిగిందని సభ్యుల ఆమోదంతోనే కృష్ణవేణి అనే సభ్యురాలను తొలగించామే తప్ప తనపై తప్పుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే మీపై అట్రాసిటీ కేసు పెడతానని సీసీ వెంకటేశ్వర్లు తెలిపారు.

**అసలేం జరిగిందంటే.. :** మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన శారద గ్రూప్లో కృష్ణవేణి సభ్యురాలుగా ఉంది. ఆమె 2020 సంవత్సరం నుంచి సరిగా పొదుపు కట్టడం లేదని తోటి సభ్యులు తెలిపారు. అయితే 2022వ సంవత్సరంలో ఆమెకు ఒకటిన్నర లక్ష బ్యాంకులను మంజూరు అయ్యిందని తెలిపారు. దానిని కూడా వద్దని చెప్పిందని అంతేకాకుండా అప్పటి నుంచి కూడా పొదుపు చెల్లించకపోవడంతో ఆమెను మిగిలిన 9 మంది సభ్యురాల ఆమోదంతో ఆమెను పొదుపు సంఘం నుంచి తొలగించి మరొకరికి అవకాశం కల్పించారు. అయితే గత నెలరోజుల క్రితం మరోసారి ఆ పొదుపు సంఘానికి 20 లక్షల లోను మంజూరు అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న కృష్ణవేణి తనకు కూడా రుణం ఇవ్వాలని సిసి వెంకటేశ్వర్లు నిలదీసింది. ఆ సమయానికి ఆమె పొదుపు సంఘంలో లేదని ఇప్పుడు రుణం మంజూరు కావాలంటే కష్టమని ఆయన తెలిపారు. కానీ బాధితురాలు కృష్ణవేణి మాత్రం తనకు పొదుపు అధికారులు, సంఘ సభ్యులు తీవ్ర అన్యాయం చేశారని తమకు న్యాయం చేయాలని వేడుకుంటుంది.

# టెన్త్‌లో ప్రతభిచూపిన యాదవ విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ చూపిన యాదవ విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందజేయనున్నామని యాదవ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (యేపా) రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆత్మకూరులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా, కందుకూరు డివిజన్‌లో పదవతరగతిలో 470 కన్నా అధికంగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందించేలా నిర్ణయించామని ఆయన తెలిపారు. యేపా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జూలై 1వ తేదీన నెల్లూరులోని కొండాయపాళెం గొలగమూడి రోడ్డుదగ్గర శ్రీ సాయిబాబాగుడి సమీపంలో పెద్దఎత్తున నిర్వహిస్తామని నాగేశ్వరరావు వివరించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర హౌసింగ్, పౌరసంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారధి విశిష్ట అతిథిగా హాజరావుతారన్నారు. ఏపా వ్యవస్థాపక అధ్యక్షుడు మాదాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు ముఖ్యఅతిధులుగా హాజరవుతారని నాగేశ్వరరావు వివరించారు. టెన్త్‌లో 470 కన్నా అధికంగా సాధించిన యాదవ సామాజికవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పీలం సురేష్ 9705800794, కటారి సుధాకర్ 9573105305లను సంప్రతించాలని ఆయన కోరారు. విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంగా, వారు భవిష్యత్తులో మరింతగా ప్రతిభ చూపాలన్న ఆశయంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో ఏపా నాయకులు కటారి సుధాకర్ యాదవ్, గాలిబోయిన అయ్యన్న యాదవ్, దేవరాల వెంకటరమణయ్య యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మేజర్ న్యూస్ వింజమూరు బీసీ కాలనీ చెందిన మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కలిగిరి సీఐ పి.వెంకట్ నారాయణ తెలిపారు. బీసీ కాలనీ చెందిన మైనర్ బాలిక బస్టాండ్ సెంటర్లో ఒక దుకాణంలో పని చేస్తుంది. సోమవారం యధావిధిగా షాప్‌లోకి పనికి వెళ్ళింది. షాప్‌లో మా ఫ్రెండ్ ఇంటి దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిపోయింది. మధ్యాహ్నం బాలిక ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు బాలిక పనిచేస్తున్న షాప్ వద్దకు వెళ్లి అడగగా తన ఫ్రెండ్ ఇంటికి వెళ్ళొస్తానని చెప్పి వెళ్లిందని చెప్పడంతో తల్లిదండ్రులు సాయంత్రం వరకు బాలిక ఆచూకీ కోసం గాలించి ఆచూకీ కనిపించకపోవడంతో పోలీసులుకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రశ్నించే వారి గొంతే నొక్కేలా కూటమి ప్రభుత్వం

- కాకాణికి తామంతా అండగా ఉంటాం : మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వారు అమలు చేస్తామన్న పథకాలు, చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతు నొక్కేలా వారి పాలన సాగుతోందని, ఇది ప్రతిపక్ష పార్టీ జిల్లా అధ్యక్షుల మొదలు సామాన్యుడి వరకు కొనసాగుతుందని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కావాలనే ఇరికించారని, కావాలనే అరెస్ట్ చేయించారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడక ముందు ఎన్నో హామిలను ఇచ్చిన కూటమి ప్రభుత్వ పెద్దలు సంవత్సర పాలనలో వాటిని అమలు చేయలేక ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై ఇలా అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని అన్నారు. ప్రజాక్షేత్రంలో బలమున్న నాయకులను అరెస్ట్ చేసి రాష్ట్రంలో వారు కోరుకున్న విధంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా వైఎస్సార్సీపీ భయపడేది లేదని, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తామంతా అండగా ఉంటామని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్నవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే చేసిన ప్రతి దానికి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన రోజు వస్తుందని విక్రంరెడ్డి పేర్కొన్నారు.

# మహానాడుకు తరలిన టీడీపీ నాయకులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి అన్ని గ్రామీణ ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వెళ్లారు. ఈ విషయాన్ని మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ మంగళవారం తెలియజేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో కార్యక్రమానికి హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనేక విషయాలను శాసనసభ్యుల ద్వారా మహానాడులో తెలియజేసినట్లు పార్టీ అధ్యక్షులు తెలిపారు. పార్టీ నాయకులు ఏడుకొండలు, రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మునిరెడ్డి, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో మంత్రులతో తటవర్తి రమేష్



**కావలి, మేజర్‌న్యూస్ :** మే నెల 27, 28, 29 మూడు రోజులు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి కావలి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తటవర్తి రమేష్ హాజరయ్యారు. మహానాడులో అందరితో కలిసి రాష్ట్ర రాజకీయ పరిస్థితుల గురించి అనేక మంత్రులతో కలసి చర్చించడం వారితో సరదాగా గడపడం. అలాగే కావలి నుండి మహానాడుకు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు కలిసి బయలుదేరి వెళ్లడం జరిగింది.

# అగ్రిగోల్డ్ భూముల్లో యథేచ్ఛగా జామాయిల్ నరికివేత

- పోలీసు సిఐడి అధికారులకు సమాచారం అందించిన గ్రామస్తులు
- రవాణాకు సిద్ధంగా ఉన్న మూడు లారీలు స్వాధీనం





**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అగ్రిగోల్డ్ భూముల్లో అక్రమార్కులు ఏపుగా పెరిగిన జామాయిల్ చెట్లను నరికి వేశారు. అధికారమే అండగా నియోజకవర్గంలో మొన్న వరికుంటపాడు కలిగిరి దుత్తలూరు మండలాల్లో ఎడెట్టిగా జామాయిల్ ఎర్రచందనం శ్రీ గంధం చెట్లు నరికి అక్రమార్కులు సొమ్ము చేసుకున్నారు. తాజాగా బుధవారం ఉదయగిరి మండలం తిరుమలపురం పంచాయతీలో ఉన్న అగ్రిగోల్డ్ భూముల్లో కొందరు గుట్టు చప్పుడు కాకుండా జామాయిల్ నరికి లారీల్లో తరలించేందుకు సిద్ధమయ్యారు. గుర్తించిన గ్రామస్తులు పోలీసులు సిఐడి అధికారులకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రవాణాకు సిద్ధంగా ఉన్న మూడు లారీలను కూలీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ నరికివేత వెనుక ఉన్న నాయకుడు ఎవరో తెలియాల్సి ఉంది. తిరుమలాపురం పంచాయతీలో అగ్రిగోల్డ్ సంస్థకు సుమారు 70 ఎకరాల భూములు కలవు ఆ భూముల్లో సుమారు ఒకటిన్నర దశాబ్దం క్రితం సమస్త జామాయిల్ సాగు చేపట్టింది ప్రస్తుతం ఆ చెట్లు బాగా ఊరడం ధర ఆశాజనకంగా ఉండడంతో అక్రమార్కుల కన్ను వాటిపై పడింది ఇంకేముంది యథేచ్ఛగా బుధవారం తెల్లవారుజామునే 40మంది కూలీలు మూడు లారీలతో తోటల్లోకి చేరుకున్నారు. గంట వ్యవధిలోనే ఐదు ఎకరాల జామాయిల్ నరికి లారీలను సైతం లోడ్ చేసి గుట్టు చప్పుడు కాకుండా తరలించేందుకు సిద్ధమయ్యారు. ఈ వ్యవహారాన్ని గుర్తించి గ్రామంలోని అగ్రిగోల్డ్ సిబ్బందులు వెంటనే పోలీసు సిఐడి అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఉదయగిరి ఎస్ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఏ.శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జామాయిల్ నరుకుతున్న కూలీలను విచారించారు. తమకేమీ తెలియదు ఇత్తడి శ్రీనివాసులు అనే వ్యక్తి కూలీకి పిలిస్తే వచ్చామని వారికి వివరించారు. దీంతో పోలీసులు కర్రతో రవాణాకు సిద్ధంగా ఉన్న మూడు లారీలను స్వాధీనం చేసుకోవడంతో పాటు కూలీలను ఆటోలను పోలీస్ స్టేషన్కు తరలించారు.

# రాయితీతో సోలార్ రూఫ్ టాప్‌ను నిర్మించుకోండి

- విద్యుత్ చార్జీలను తగ్గించుకోండి
- కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సూర్య ఘర్ బిజిలి యోజన' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో విజన్ 2047, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని, సామాన్య ప్రజలకు కరెంటు బిల్లు తగ్గించుకోడానికి సోలార్ సూర్యఘర్ బిజిలీ యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక కిలో వాట్ విద్యుత్ ఉత్పత్తి సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని అందులో 30 శాతం సబ్సిడీ లభిస్తుందని వివరించారు. మిగిలిన మొత్తంలో 90శాతానికి బ్యాంకు ఋణ సదుపాయం ఇస్తుందని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తప్పనిసరిగా తమ సొంత గృహాలకు సోలార్ విద్యుత్ ప్యానెళ్లను అమర్చుకొని, పథకం విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. వేసవికాలంలో సోలార్ పలకలు ఇంటిపై ఏర్పాటు చేసుకున్నందు వల్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు ఇళ్లు కూడా చల్లగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం బయట మార్కెట్లో విద్యుత్తును యూనిట్ ధర ఎక్కువ రేటుతో కొని వినియోగదారులకు ఇస్తున్నామని, అదే సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుంటే ఇంటికి సరిపడా విద్యుత్‌ను వాడుకుని మిగిలింది గ్రిడ్‌కు పంపించవచ్చని తెలిపారు. 25 సంవత్సరాల గ్యారంటీతో ఈ సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు సంవత్సరాలలో మీరు పెట్టే పెట్టుబడి మీకు పూర్తిగా వస్తుందని మిగిలిన 20 సంవత్సరాలు విద్యుత్తును ఉచితంగా వాడుకోవచ్చు అని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో సోలార్ విద్యుత్ ప్రదర్శనను త్వరలో ఏర్పాటు చేసి ప్రజలకు, ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నామని, అదేవిధంగా సచివాలయాల వారీగా అవగాహన సదస్సులను నిర్వహించి లబ్దిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, ఈఈ శ్రీధర్, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈలు శేషగిరిరావు, రహంతు జానీ, డిఈ హిదాయతుల్లా, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘా నీడలో నెల్లూరు జిల్లా : ఎస్పీ జి.కృష్ణకాంత్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించటకు వినూత్న చర్యలు తీసుకుంటున్నట్లు నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. నెల్లూరు పట్టణ, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ కెమెరాల ద్వారా సంబంధిత డిఎస్పి ఆధ్వర్యంలో ఆయా సీఐ, ఎస్ఐలు మంగళవారం పర్యవేక్షించారు. జిల్లాలోని శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ, డ్రోన్ల ద్వారా జల్లెడ పడుతున్నారు. అందులో భాగంగా నేడు ఓపెన్ డ్రింకింగ్ పై ఉక్కు పాదం మోపుతూ కేసు నమోదు చేశారు. నేర నియంత్రణె లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలతో నిఘ నిరంతరం ఉంటుందని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టిసారించి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ, నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలపాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## కాకాణి కుటుంబానికి అండగా వైసీపీ : ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డైకస్ రోడ్ కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసంలో మంగళవారం మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ప్రభుత్వం పెట్టిన అక్రమకేసు నిలవదని వారు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. గోవర్ధన్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, 3, 4, 5, 11 డివిజన్ ఇన్‌చార్జ్‌లు నారాయణ రెడ్డి, సందాని, సుబ్బారెడ్డి, మహేష్ యాదవ్, వైసిపి నాయకులు ఆర్‌కె కృష్ణారెడ్డి, హరిబాబు, సింగం శెట్టి అశోక్, కొండయ్య, ప్రసన్న, పెంచలబాబు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో ఎమ్మెల్యే కావ్యను పలకరించిన సీఎం



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహానాడును వైయస్సార్ కడప జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా మే నెల 27, 28, 29 తేదీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మహానాడు కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. మహానాడు జరుగుచున్న కార్యక్రమంపై మంత్రులు, ఎమ్మెల్యేలను సభా వేదిక పైకి ఆహ్వానించారు. అక్కడే ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావలి ఎమ్మెల్యేని చూడగానే ఏమి.. కావ్య కృష్ణారెడ్డి ఎలా ఉన్నారు. మీ నియోజకవర్గంలో అభివృద్ధి జోరుగా సాగుతుందా.. అలాగే కావలి అభివృద్ధికి కష్టపడి పని చేయాలని తను చేస్తున్న అభివృద్ధి పనులపై కితాబిచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కావలి నియోజకవర్గం ప్రజలకు సీఎం చంద్రబాబు.. కావలి నియోజకవర్గం గురించి మాట్లాడడం పట్ల అక్కడి నాయకులు, కార్యకర్తలు, అభిమానులలో ఆనందానికి అవధులు లేవు.

## రెవెన్యూ వసూళ్లపై పూర్తి స్థాయి దృష్టి సారించండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలో రెవెన్యూ వసూళ్లపై పూర్తి స్థాయి దృష్టి సారించాలని కమిషనర్ వైఓ నందన్ రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయాల మేరకు నిర్దేశించిన లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని, వారి దైనందిన పురోగతిపై ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. మొండి బకాయిదారుల గృహాలు, ఇతర ఆస్తులకు సంభందించిన, తాగు నీటి కనెక్షన్లను తొలగించేలా చర్యలు తీసుకుని, పన్నుల వసూళ్ళ లక్ష్యాలను వంద శాతం సాధించాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటి సర్వేలను క్రమం తప్పకుండా నిర్వహించి పన్ను పరిధిలోకి వచ్చే అన్ని ఆస్తుల వివరాలను నమోదు చేయాలని, అన్ని ఆస్తులకు అసెస్మెంట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.